క్లుప్తంగా

మహిళలు స్వయం ఉపాధిపై దృష్టిసారించాలి



కోలాట బృందం సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

త్రిపురారం : మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగా రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్ద దేవుల పల్లి గ్రామంలో కోలాటంలో శిక్షణ పొందుతున్న రెండు బృందాల సభ్యులు రూ.10వేల చొప్పున అర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు బుసిరెడ్డి పాండురంగా రెడ్డిని శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యడవల్లి దిలీప్ రెడ్డి, బాబుసాయి పేట సర్పంచ్ కలగాని శ్రవన్ కుమార్, గోపగాని నర్సయ్య, అంబటి కృష్ణ, మునీర్, కోటేష్, తరుణ్, దుర్గయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారి అమరత్వంతోనే తెలంగాణ సాధన



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : శ్రీకాంతాచారి అమరత్వంతోనే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్ అన్నారు. ఆదివారం పట్టణలలోని ఎన్నెస్పీ క్యాంపులోని అమరవీరులు స్థూపం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కుమ్మరికుంట్ల సుధాకర్, మురళియాదవ్, జయరాజ్, మహేష్, హరి, శ్రావణి, రాజు, శ్రీకాంత్, సైదులు, భాస్కర్ పాల్గొన్నారు.

నిడమనూరు కాంగ్రెస్ నాయకుల కల నెరవేరింది

నిడమనూరు : కుందూరు జానారెడ్డికి ఎప్పుడూ మండల కేంద్రంలో మెజార్టీ తగ్గేది. కానీ ప్రస్తుతం తన తనయుడు జైవీర్‌రెడ్డికి మండల కేంద్రంలో 1280 ఓట్లు అధిక్యం వచ్చింది. దీంతో ఆ మండల నాయకుల కల నెరవేరినట్లయింది. జైవీర్‌రెడ్డికి 2,458 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థికి 1178 ఓట్లు వచ్చాయి. భగత్ కంటే జైవీర్‌రెడ్డికి 1280 ఓట్లు అధికంగా వచ్చాయి. తండ్రికి దక్కని మెజార్టీ కుమారుడికి దక్కిందని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరపడ్డారు. మండలంలో సైతం రెండు, మూడు బూత్‌ల్లో తప్ప మిగిలిన అన్నింటిలోనూ కాంగ్రెస్ అభ్యర్థికే మెజార్టీ ఓట్లు వచ్చాయి.

క్యాంపు కార్యాలయంలోకి దూసుకెళ్లిన కార్యకర్తలు

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించి సత్తా చాటడంతో ఆ పార్టీ అభిమానులు ఒక్కసారిగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి చొచ్చుకొనిపోయారు. కొంత మంది యువకులు అత్యుత్సాహంతో కార్యాలయంలోని ఫొటోలను బయటకు తీసుకొచ్చి రోడ్డుపై వేశారు. విషయం తెలుసుకున్న టూటౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని యువకులను అక్కడి నుంచి పంపించారు. అనంతరం కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మిర్యాలగూడలో కాంగ్రెస్‌దే విజయం

- 48,782 మెజార్టీతో గెలుపొందిన బత్తుల లక్ష్మారెడ్డి
- హ్యాట్రిక్ మిస్సైన బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు
- వరుసగా రెండోసారి సీపీఎం అభ్యర్థి రంగారెడ్డి డిపాజిట్ గల్లంతు

మిర్యాలగూడ : అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి విజయ సాధించారు. ఆదివారం నిర్వహించిన ఓట్ల లెక్కింపు సమీప పత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మీద 48,782 మెజార్టీతో గెలుపొందాడు. చివరి క్షణంలో మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థి బీఎల్ఆర్‌ను ప్రకటించారు. ఎన్నికల ప్రచారానికి కొన్ని రోజులే సమయం ఉండడం, అది కూడా కాంగ్రెస్ పెద్దలు ప్రచారానికి హాజరుకాకపోవడంతో ప్రచార భారాన్ని మొత్తం తన భుజంపై మోసి కార్యకర్తలు నిరుత్సాహ పడకుండా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టారు. కాంగ్రెస్‌లో రెండు, మూడు గ్రూపులు ఉన్నప్పటికీ అందరిని కలుపుకోని వెళ్లి కాంగ్రెస్‌పార్టీ విజయమే లక్ష్యంగా ప్రచారాన్ని కొనసాగించారు.

రౌండ్ రౌండ్‌కు బీఎల్ఆర్‌దే అధిక్యం

ఆదివారం నల్లగొండలో మిర్యాలగూడ నియోజకవర్గానికి సంబంధించి 14 టేబుళ్లలో 19రౌండ్లలో నిర్వహించిన ఎన్నికల కౌంటింగ్‌లో మిర్యాలగూడ నియోజకవర్గానికి సంబంధించి ప్రతి రౌండ్ కౌంటింగ్‌లోనూ బీఎల్ఆర్ తన ఆధిపత్యాన్ని కనబరిచారు. ఏ రౌండ్‌లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు కాంగ్రెస్ అభ్యర్థి బీఎల్ఆర్‌కు పోటీని ఇవ్వలేకపోయారు. బీఎల్ఆర్‌కు పోస్టల్ బ్యాలెట్లతో కలిపి 1,16,402 ఓట్లు వచ్చాయి. కాగా బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుకు ఈవీఎంలు పోస్టల్ బ్యాలెట్లతో కలిపి 66,121 ఓట్లు వచ్చాయి.



మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ప్రజలకు అభివాదం చేస్తున్న బత్తుల లక్ష్మారెడ్డి

బత్తుల లక్ష్మారెడ్డి బయోడేటా

పేరు : బత్తుల లక్ష్మారెడ్డి
తల్లిదండ్రులు : బత్తుల ఈశ్వర్‌రెడ్డి, వెంకట్రామమ్మ
విద్యాభ్యాసం : ఐటీఐలో డీజిల్ మెకానిక్
కుటుంబ నేపథ్యం : భార్య: మాధవి, కుమారులు : సాయిప్రసన్నకుమార్, సాయిఈశ్వర్ గణేష్‌కుమార్
రాజకీయ ప్రస్థానం : 2020 కాంగ్రెస్ పార్టీలో చేరి కౌన్సిలర్‌గా గెలుపొంది మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మిర్యాలగూడ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు.

సామాజిక వేత్త నుంచి ఎమ్మెల్యేగా బీఎల్ఆర్

బత్తుల లక్ష్మారెడ్డి ఐటీఐల్ డీజిల్ మెకానిక్‌గా విద్యను అభ్యసించి, ఆతరువాత బీఎల్ఆర్ లారీ ట్రాన్స్‌పోర్టును వృత్తిగా చేపట్టారు. ట్రాన్స్‌పోర్ట్‌లో అంచెలంచెలుగా ఎదిగి ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. 2015 నుంచి బీఎల్ఆర్ మిర్యాలగూడలో సామాజిక కార్యక్రమాలను చేపట్టారు. అయ్యప్ప, హనుమాన్ ఇతర మాలధారులకు అన్నదానాలు, వేసవిలో ప్రజలకు మజ్జిగ పంపిణీ, ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ల పంపిణీ, మృతిచెందిన వారి ఇంట్లో బంధువులకు అన్నదానాలు, వివాహం చేసుకుంటున్న పేదింటి అమ్మాయిలకు శ్రీ శ్రీనివాస కల్యాణమస్తు కార్యక్రమం కింద చీరతో పాటు సరుకులు అందజేత, ఇంక ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు అనంతరం 2020 రాజకీయ రంగం ప్రవేశం చేసి కాంగ్రెస్‌లో చేరి ఆ సంవత్సరం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా గెలుపొందడమే కాకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో అదిష్టానం బీఎల్ఆర్‌ను కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా పదవిని అప్పజెప్పింది. ఇక అసెంబ్లీ ఎన్నికల సమీపించడంతో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసి కొన్ని ఒడిదుడుకుల నడుమ ప్రచారాన్ని చేపట్టి చివరికి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

మిర్యాలగూడ నియోజకవర్గ అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలు

అభ్యర్థి పేరు	పోలైన ఓట్లు
1. బత్తుల లక్ష్మారెడ్డి (కాంగ్రెస్)	1,14,462
2. నల్లమోతు భాస్కర్‌రావు (బీఆర్ఎస్)	65680
3. జూలకంటి రంగారెడ్డి (సీపీఎం)	3234
4. సాధినేని శ్రీనివాస్‌రావు (బీజేపీ)	3042
5. సయ్యద్ ఫారుఖ్ (స్వతంత్ర)	1155
6. జనార్ధన్‌రెడ్డి గున్‌రెడ్డి (స్వతంత్ర)	1038
7. బంటు రవి (స్వతంత్ర)	574
8. మట్టపల్లి అంకులమ్మ (స్వతంత్ర)	553
9. పి. ఎల్లయ్య (స్వతంత్ర)	492
10.బొలసాని క్రిష్టయ్య (స్వతంత్ర)	472
11. తారి ఎల్లయ్య (స్వతంత్ర)	379
12. బారెడ్డి లక్ష్మారెడ్డి (స్వతంత్ర)	332
13. గోపి వస్కుల (స్వతంత్ర)	317
14. కోల సైదులు (స్వతంత్ర)	305
15. మహేశ్వరం చిరంజీవి (స్వతంత్ర)	199
16. సైదా లావూరి (స్వతంత్ర)	195
17. కుక్కుడాల మనోజ్‌కుమార్ (స్వతంత్ర)	164
18. బొడ్డు వెంకన్నయాదవ్ (స్వతంత్ర)	148
19. జానయ్య నందిపాటి (స్వతంత్ర)	107
20. పెద్ద అంజయ్య వజ్రంగి (స్వతంత్ర)	101
21. అశోక్‌రెడ్డి (స్వతంత్ర)	102
22. మల్లాది వెంకటరమణరెడ్డి (స్వతంత్ర)	84
23. దేవులపల్లి కార్తీక్‌రాజు (స్వతంత్ర)	72



ఆర్‌ఓల నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న దేవరకొండ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

దేవరకొండ 'హస్త' గతం

- కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్ గెలుపు
- బీఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్‌పై 30,021 ఓట్లతో విజయం
- హ్యాట్రిక్ మిస్సైన రవీంద్రకుమార్
- బీజేపీ అభ్యర్థి లాలునాయక్ డిపాజిట్ గల్లంతు

దేవరకొండ : తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో భాగంగా ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో దేవరకొండ నియోజకవర్గం హస్త గతం అయింది. కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలపొందారు. తన సమీప ప్రత్యర్థి రమావత్ రవీంద్రకుమార్‌పై 30,021 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2,51, 226 ఓట్లకు గాను 2, 12, 600 ఓట్లు పోలయ్యాయి. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్‌కు 1, 11, 344 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్ 81, 323ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి లాలునాయక్ 9,750 ఓట్లు వచ్చాయి. నియోజకవర్గంలో 1,412 పోస్టల్ బ్యాలెట్ల ఓట్లు ఉండగా అందులో బీఆర్ఎస్ అభ్యర్థికి 280, కాంగ్రెస్ అభ్యర్థికి 876 ఓట్లు పోలయ్యాయి. సర్వీస్ ఓట్లు బాలునాయక్‌కు 12కు పోలు కాగా రమావత్ రవీంద్రకుమార్‌కు 08 ఓట్లు పోలయ్యాయి.

ఒకసారి జెడ్పీచైర్మన్, రెండోసారి ఎమ్మెల్యేగా..

దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ శాసన సభ ఎన్నికల్లో విజయం సాధించడంతో రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలువగా 2014 సిట్టింగ్ స్థానాన్ని సీపీఐకి కేటాయించడంతో పోటీ చేయలేదు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నుంచి చందంపేట జెడ్పీటీసీగా గెలుపొంది నల్లగొండ ఉమ్మడి జిల్లా చైర్మన్‌గా పని చేశారు. 2018 ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ పార్టీ తరపున దేవరకొండ ఎమ్మెల్యేగా పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ చేతలో ఓటమి పాలయ్యారు. తాజాగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడంతో రెండు పర్యాయాలు దేవరకొండ ఎమ్మెల్యేగా గెలుపొందినట్లయ్యింది.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ ఆదివారం వెలువడిన ఫలితాల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించడం పట్ల దేవరకొండ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మొదటి నుంచి స్పష్టమైన ఆదిపత్యాన్ని కొనసాగిస్తూ సుమారుగా 30వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ విజయం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దేవరకొండ, కొండమల్లేపల్లి పట్టణాల్లో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.



కొండమల్లేపల్లిలో బాలునాయక్‌కు ఘన స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

బాలునాయక్ బయోడేటా

పేరు : నేనావత్ బాలునాయక్
తల్లిదండ్రులు : లస్కర్, గమాని
భార్య : జ్యోతిప్రసన్న, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు
విద్యార్హత : ఎంఏ
స్వస్థలం : సూర్యతండా, దేవరకొండ
చేపట్టిన పదవులు
2001లో దేవరకొండ జెడ్పీటీసీగా పనిచేశారు. 2008నుండి 2009వరకు దేవరకొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా, 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి విజయం సాధించారు. 2014లో ఉమ్మడి చందంపేట జెడ్పీటీసీగా గెలుపొంది ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. 2018లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్ చేతిలో ఓటమిపాలయ్యారు. తిరిగి 2023అసెంబ్లీ సెగ్మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున పోటీ చేసి రెండో సారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

దేవరకొండ నియోజకవర్గ అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలు

అభ్యర్థి పేరు	పోలైన ఓట్లు
1. నేనావత్ బాలునాయక్ (కాంగెస్)	1,11,344
2. రమావత్ రవీంద్రకుమార్‌కు (బీఆర్ఎస్)	81,323
3. కేతావత్ లాలునాయక్ (బీజేపీ)	9,750
4. ముదావత్ వెంకటేశ్ చౌహాన్ (బీఎస్పీ)	3,995
5. కేతావత్ బాబురాం (స్వతంత్ర)	627
6. కొర్ర లక్పతి (స్వతంత్ర)	690
7. కేతావత్ రమేశ్ (స్వతంత్ర)	282
8. గుగులోతు రవినాయక్ (స్వతంత్ర)	244
9. ఇస్లావత్ కిషన్ (స్వతంత్ర)	299
10. కేలావత్ వశ్యా (స్వతంత్ర)	352
11. ముదావత్ సీత్రాం (స్వతంత్ర)	852
12.రమావత్ గోపాల్‌కృష్ణ (స్వతంత్ర)	1353
13. వడ్త్య శ్రీను (స్వతంత్ర)	1058

ప్రజా తీర్పును గౌరవిస్తా

- మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం రెండు నెలలుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడ్డారని అయినప్పటికీ వెలువడిన ఫలితాల నేపథ్యంలో వచ్చిన ప్రజా తీర్పును తాను గౌరవిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపోటములు సహజమని ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులెవ్వరూ కూడా అధైర్యపడాల్సిన అవసరం లేదని, అందరు సంయమనం పాటించాలని కోరారు. గడిచిన పదేళ్ల కాలంలో మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలు 2014, 2018 ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా జరిగే ఎన్నికల్లో గెలుపు, ఓటమిలు సహజమని రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. పదవులతో నిమిత్తం లేకుండా ప్రజలందరికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, నియోజకవర్గంలో ఉన్న ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ఓర్పుతో ఉండాలని, గతంలో లాగానే మీ కష్టాల్లో తోడుగా ఉంటానని, ప్రజల కోసం తాను చేసే సేవలు ఆగవని, ఎల్లప్పుడు మీ సేవలోనే ఉంటానని ఆయన పేర్కొన్నారు.

ప్రజల తీర్పును శిరసావహిస్తా

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : నాగార్జునసాగర్‌లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని తనకు ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలో ఉండి గడిచిన రెండున్నరేళ్లలో పారదర్శకంగా, శాంతియుతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. ప్రస్తుతం ప్రజలు గెలిపించిన కాంగ్రెస్ అభ్యర్థి నియోజకవర్గ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. తన ఓటమికి గల కారణాలను విశ్లేషించుకొని స్థానికంగా ఉంటూ బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టతకు కృషి చేస్తానన్నారు. సాగర్ నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసవహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నోముల భగత్

తొలిసారి అసెంబ్లీకి..

మిర్యాలగూడ, హాలియా : మిర్యాలగూడ, నాగార్జున సాగర్ నియోజకవర్గాల నుంచి గెలుపొందిన అభ్యర్థులు తొలిసారిగా అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు. వీరంతా కాంగ్రెస్‌పార్టీ నుంచే విజయం సాధించడం విశేషం.



కె. జైవీర్‌రెడ్డి



బత్తుల లక్ష్మారెడ్డి

- మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్‌ను చివరి నిమిషంలో దక్కించుకున్న బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుపై భారీ మెజార్టీతో విజయం సాధించారు. బత్తుల లక్ష్మారెడ్డి ఇప్పటికే మిర్యాలగూడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొంది తొలిసారి అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు.
- మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు జయవీర్‌రెడ్డి 41 వయస్సులో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రస్తుత ఎన్నికల్లో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి బరి నుంచి తప్పుకుని ఆయన వారసుడైన కుందూరు జయవీర్‌రెడ్డిని పోటీలో నిలిపారు. ఈ ఎన్నికల్లో కుందూరు జయవీర్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించి అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు.

ప్రజలు మార్పు కోరుకున్నారు

మిర్యాలగూడ: తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకున్నారని అందువల్లనే కాంగ్రెస్ పార్టీకి అధిక సీట్లు వచ్చాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రజా సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. అహంకారంతో నిర్ణయాలు తీసుకున్నారని, ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా అహంకారంతో పాలన సాగించారని, దానివల్ల ప్రభుత్వం, పాలకులపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని ఆరోపించారు.

నాగార్జునసాగర్‌లో కాంగ్రెస్‌కే పట్టం

- కుందూరు జైవీర్‌రెడ్డి 56, 310 ఓట్ల మెజార్టీతో గెలుపు
- రెండో స్థానానికి పరిమితమైన బీఆర్ఎస్
- డిపాజిట్ కోల్పోయిన బీజేపీ అభ్యర్థి

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా రెపరెప లాడింది. కాంగ్రెస్ దెబ్బకు బీఆర్ఎస్ మట్టికరిచింది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తన వారసుడు కుందూరు జైవీర్‌రెడ్డి గెలుపు కోసం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనతో విస్తృత ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీని విజయ తీరానికి చేర్చారు. నాగార్జునసాగర్ నియోజకవర్గం లో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయభేరీ మోగించింది. 2021లో జరిగిన ఉప ఎన్నికల్లో నోముల భగత్‌పై 18వేలకుపైగా ఓట్ల తేడాతో ఓటమి చవిచూసిన మాజీ మంత్రి జానారెడ్డి ఆ తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికల నుంచి తప్పుకున్న ఆయన ఈ ఎన్నికల్లో ఆయన తనయుడు కుందూరు జైవీర్‌రెడ్డిని బరిలో నిలిపి బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌ను 56,310 ఓట్ల మెజార్టీతో ఓడించి చారిత్రాత్మికమైన విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో మరో అరుదైన విషయమూ చోటు చేసుకుంది. 2018, 2021 ఎన్నికల్లో నోముల నర్సింహయ్య, నోముల భగత్ చేతిలో రెండుసార్లు ఘోర పరాజయం చెందిన కుందూరు జానారెడ్డి ఐదేళ్ల తరువాత ఆయన తనయుడు జైవీర్‌రెడ్డిని అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిపి బీఆర్ఎస్ అభ్యర్థి భగత్‌ను మూడింతల ఓట్ల మెజార్టీతో చిత్తుచిత్తుగా ఓడించారు.



హాలియా : జైవీర్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ..

నియోజకవర్గంలో మొత్తం 233412 మంది ఓటర్లు ఉండగా ఇందులో 2,00235 ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి 15 మంది పోటీ చేయగా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో విజయం మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డిని వరించింది. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలన్నీ సర్వశక్తులు ఒడ్డి తలపడ్డ సాగర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి 56,310 వేల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కుందూరు జయవీర్‌రెడ్డికి 1,18, 566 ఓట్లు రాగా నోముల భగత్‌కి 63, 521 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి కంకనాల నివేదితరెడ్డికి 6425 ఓట్లు వచ్చాయి. కౌటింగ్ ప్రారంభమైన నాటి నుంచి ప్రతి రౌండ్‌లో కూడా బీఆర్ఎస్ పార్టీ లీడ్ చూపకుండా చేతిలెత్తేసింది. అన్ని రౌండ్లలో కాంగ్రెస్ అధిక్యతను కనబర్చడంతో బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ కౌటింగ్ హాల్ నుంచి బయటకు వెళ్లిపోయారు. నియోజకవర్గంలోని గుర్రంపోడు, పెద్దవూర, తిరుమలగిరి(సాగర్), అనుముల, నిడమనూరు, త్రిపురారం, మాడుగులపల్లి మండలాలతో పాటు హాలియా, నందికొండ మున్సిపాటీల్లో కాంగ్రెస్ భారీ మెజార్టీని సాధిస్తూ వచ్చింది. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ కానీ బీఆర్ఎస్ పోటీ ఇవ్వలేక పోయింది. 2018, 2021 ఎన్నికల వరకు గులాబీ దళానికి కంచుకోటగా ఉన్న ఉన్న సాగర్ నియోజకవర్గం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు బీఆర్ఎస్‌కు షాకిచ్చిన కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు కాంగ్రెస్ అభ్యర్థి అధిక్యం కనబరుస్తూ విజయం కైవసం చేసుకున్నారు.

జానారెడ్డి రికార్డు బ్రేక్ చేసిన జైవీర్‌రెడ్డి

నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 2004లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గుండెబోయిన రామ్మూర్తిపై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కుందూరు జానారెడ్డి 28,772 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ మెజార్టీని ఇప్పటి వరకు ఎవరూ అధిగమించలేదు. 2023లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌పై కుందూరు జైవీర్‌రెడ్డి 56,310ఓట్ల మెజార్టీతో విజయం సాధించి మాజీ మంత్రి జానారెడ్డి నెలకొల్పిన రికార్డును జైవీర్‌రెడ్డి అధిగమించారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోనే ఈ మెజార్టీ అత్యధికమని చెప్పవచ్చును.

కుందూరు జైవీర్‌రెడ్డి బయోడేటా

పేరు : కుందూరు జైవీర్‌రెడ్డి
తల్లిదండ్రులు : కుందూరు జానారెడ్డి, సుమతి
కుటుంబం : భార్య భవానీ, అనుశ్రీ, కుమారులు రణదేవ్, శివ్
పుట్టిన తేదీ : 08-10-1982
విద్యార్హతలు : బీఈ మెకానికల్ ఇంజనీరింగ్, ఎంఎస్ (న్యూయార్క్)
స్వస్థలం : అనుముల,
రాజకీయ నేపథ్యం : 2009 నుంచి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పని చేస్తున్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 2009, 2014, 2018 సాధారణ ఎన్నికల్లో, 2021లో జరిగిన ఉప ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో క్రియాశీలకంగా పని చేశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 2009, 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన తన తండ్రి కుందూరు జానారెడ్డి గెలుపులో తన వంతు పాత్ర పోషించారు. 2021లో జరిగిన సాగర్ ఉప ఎన్నికల్లో తండ్రి కుందూరు జానారెడ్డి గెలుపు కోసం అహర్నిశలు పని చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో నాగార్జునసాగర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.

నాగార్జున సాగర్ నియోజకవర్గ అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలు

అభ్యర్థి పేరు	పోలైన ఓట్లు
1.కుందూరు జయవీర్‌రెడ్డి (కాంగ్రెస్)	118566
2.నోముల భగత్(బీఆర్ఎస్)	63521
3.కంకనాల నివేదితరెడ్డి (బీజేపీ)	6425
4.లోకబోయిన రమణ ముదిరాజ్ (బీఎస్పీ)	1304
5.మనున అనిత (అలవెన్స్ఆఫ్ డెమోక్రసీ)	1119
6.నకిరేకంటి అన్నపూర్ణ (యుగ తలసీ)	233
7.పోతుగంటి కాశయ్య (ఎంసీపీఐయూ)	312
8.జక్కుల నరసింహ (సీపీఐ(ఎంఎల్))	131
9.మామిడి సైదయ్య(డీఎస్పీ)	1454
10.బి. రుక్మిణి నాయక్ (జై మహాభారత్)	99
11.గవ్వలపల్లి సుబ్రమణ్యం(స్వతంత్ర)	230
12.కుక్కల గిరిబాబు (స్వతంత్ర)	255
13.చిట్టిబోలు సురేందర్ (స్వతంత్ర)	2030
14.పానుగోతు లాల్‌సింగ్(స్వతంత్ర)	2062
15. వనం విజయ్ కుమార్(స్వతంత్ర)	1149

ఆరు గ్యారంటీలే గెలిపించాయి

- కుందూరు జైవీర్‌రెడ్డి



హాలియా: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకే పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చాయని నాగార్జునసాగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని కౌంటింగ్ హాల్ నుంచి బయటకు వచ్చిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనకు 30వేల మెజార్టీ వస్తుందని ఆశించానని ప్రజలు మాత్రం 56వేల మెజార్టీని అందించారని పేర్కొన్నారు. తన గెలుపు కోసం శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా

- బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ: నియోజకవర్గ ప్రజలందరికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యేగా గెలుపొందిన బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. నల్లగొండలోని కౌంటింగ్ కేంద్రం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. తనపై అభిమానంతో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు తన గెలువు కోసం కృషిచేశారని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ఇక ముందు కూడా కొనసాగిస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

ప్రజలకు రుణపడి ఉంటా

- నేనావత్ బాలునాయక్



దేవరకొండ : శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తనను గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని దేవరకొండ ఎమ్మెల్యే గా గెలుపొందిన నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆది వారం నల్లగొండలోని కౌంటింగ్ కేంద్రం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నిరంకుశత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తామని తెలిపారు. తన గెలుపునకు కృషిచేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.


‘జయ’ వీరుడికి అభినందన మందారమాల
శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు
శాసనసభ్యులు
నాగార్జున సాగర్ నియోజకవర్గం
యువ కెరటం, నాగార్జున సాగర్ ప్రజల ఆశాజ్యోతి
తండ్రికి తగ్గ తనయుడు, అత్యధిక మెజారిటి సాధించిన
శ్రీ కుందూరు జయవీర్ అన్న గారికి
మా హృదయపూర్వక శుభాభినందనలు...
మీరు మరెన్నో విజయ కెరటాలు ఎగురవేయాలని
మనస్ఫూర్తిగా కోరుకుంటూ...
With Best Compliments From
మీ తమ్ముడు మిట్టపల్లి వెంకటేష్